ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 24.02.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మహారాష్ట్ర, జార్ఖండ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుండి నాలుగు రోజుల పాటు పర్యటిస్తారు.

2. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన - అర్బన్ 2.0 కింద 16 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ప్రభుత్వం 2 లక్షల 88 వేలకు పైగా ఇళ్లను మంజూరు చేసింది.

3. దేశంలో క్వాంటం కంప్యూటింగ్, క్లౌడ్ మౌలిక సదుపాయాలలో పెట్టుబడులు పెట్టాలని **IBM** యోచిస్తోందని సమాచార, సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

4. ఐసీసీ టీ20 క్రికెట్ ప్రపంచ కప్‌లో భాగంగా నిన్న రాత్రి ముంబైలో జరిగిన మ్యాచ్‌లో వెస్టిండీస్ - జింబాబ్వేపై విజయం సాధించింది.

---------------------------

**PREZ-VISIT**

మహారాష్ట్ర, జార్ఖండ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుండి నాలుగు రోజుల పాటు పర్యటిస్తారు. పీడీ హిందూజా హాస్పిటల్ నిర్వహిస్తున్న ప్రాణాలను కాపాడడం - ఆరోగ్యవంతమైన భారత్ ను నిర్మించడం అనే దేశవ్యాప్త ప్రచారాన్ని రాష్ట్రపతి ఈరోజు ముంబైలోని లోక్ భవన్‌లో ప్రారంభిస్తారు.

కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ బుల్ధానాలోని షెగావ్‌లో రేపు నిర్వహిస్తున్న 'జాతీయ ఆరోగ్య ఉత్సవం 2026'లో రాష్ట్రపతి పాల్గొంటారు. నాగ్‌పూర్‌లో బ్రహ్మా కుమారీలు నిర్వహించే గోల్డెన్ ఏరా ఆఫ్ మహారాష్ట్ర త్రూ యూనిటి అండ్ ట్రస్ట్ రాష్ట్ర స్థాయి ప్రారంభోత్సవంలో కూడా రాష్ట్రపతి పాల్గొంటారు.

ఎల్లుండి గురువారం జంషెడ్‌పూర్‌లోని శ్రీ జగన్నాథ ఆధ్యాత్మిక, సాంస్కృతిక ఛారిటబుల్ సెంటర్ ట్రస్ట్ ఆద్వర్యంలో శ్రీ జగన్నాథ ఆలయంలో జరిగే భూమి పూజ కార్యక్రమంలో రాష్ట్రపతి పాల్గొంటారు. జంషెడ్‌పూర్‌లోని మణిపాల్ టాటా మెడికల్ కాలేజీని కూడా సందర్శించి విద్యార్థులతో సంభాషిస్తారు. శుక్రవారం, రాజస్థాన్‌లోని పోఖరాన్‌లో వాయుశక్తిని రాష్ట్రపతి వీక్షించనున్నారు.

**NSD**

-----------------------

**PMAY-URBAN 2.0**

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన - అర్బన్ 2.0 కింద ప్రభుత్వం 2 లక్షల 88 వేలకు పైగా ఇళ్లను మంజూరు చేసింది. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, జమ్మూ కాశ్మీర్ సహా 16 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో కొత్తగా మంజూరు చేయబడిన ఇళ్లకు ఆమోదం లభించిందని గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ పథకం కింద ప్రస్తుతం 13 లక్షల 61 వేలకు పైగా ఇళ్లు మంజూరయ్యాయని కూడా మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆర్థికంగా బలహీన వర్గాలు, తక్కువ ఆదాయ వర్గాలు, మధ్య-ఆదాయ వర్గాలకు చెందిన పట్టణ కుటుంబాలు గృహాలు పొందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

-----------------------

**REV. PM-SURYAGHAR SCHEME**

దేశ స్వచ్ఛ ఇంధన పథకంలో – "ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం" ప్రశంసనీయమైనదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి సోషల్ మీడియా పోస్ట్ కు స్పందిస్తూ మోదీ... ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందిన వారందరినీ అభినందించారు. దేశవ్యాప్తంగా ముప్పై లక్షల గృహాలు ఇప్పుడు సౌరశక్తితో సాధికారత పొందాయని జోషి పేర్కొన్నారు. సురక్షితమైన ఇంధనం, హరిత భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న దేశాన్ని నిర్మించడానికి ప్రభుత్వం చేస్తున్న కృషిలో ఇదొక ముఖ్యమైన పథకమని ప్రధానమంత్రి అన్నారు.

**NSD**

**-----------------------**

**NADDA-HEALTHCARE**

భారతదేశాన్ని వైద్య రంగంలో ప్రపంచ గమ్యస్థానంగా మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని - ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన అడ్వాంటేజ్ హెల్త్‌కేర్ ఇండియా 8వ ఎడిషన్ సందర్భంగా మాట్లాడుతూ నడ్డా.... వైద్య ప్రయాణాన్ని దేశాల మధ్య విశ్వాసాన్ని పెంపొందించే, ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేసే సహకార మార్గంగా ప్రభుత్వం చూస్తుందని అన్నారు. కార్డియాలజీ, ఆంకాలజీ, అవయవ మార్పిడి, ఆర్థోపెడిక్స్, న్యూరోసైన్స్‌తో సహా విస్తృత శ్రేణి ప్రత్యేకతలలో అత్యంత నైపుణ్యం కలిగిన వైద్య నిపుణులు, ఆధునిక ఆరోగ్య సంరక్షణ, మౌలిక సదుపాయాలు అధునాతన చికిత్సను అందిస్తున్నాయని మంత్రి అన్నారు.

**NSD**

**------------------------**

**VAISHNAW-IBM**

దేశంలో క్వాంటం కంప్యూటింగ్, క్లౌడ్ మౌలిక సదుపాయాలలో పెట్టుబడులు పెట్టాలని **IBM** యోచిస్తోందని సమాచార, సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. దేశంలో ముఖ్యంగా

అధునాతన సెమీకండక్టర్ నోడ్‌లలో డిజైన్ బృందాలను **IBM** మరింత బలోపేతం చేస్తోందని వైష్ణవ్ తెలిపారు. తద్వారా దేశంలో యువతకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని మంత్రి అన్నారు.

**NSD**

**-----------------------**

**REV. SHAH- BHARAT TAXI**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిన్న న్యూఢిల్లీలో భారత్ టాక్సీ డ్రైవర్లతో సంభాషించారు. భారత్ టాక్సీ డ్రైవర్లకు - వారి పనిపై యాజమాన్య హక్కులను కల్పించడం ద్వారా సాధికారత లభిస్తుందని అమిత్ షా అన్నారు. ఇటువంటి చర్యలు చేపట్టడం ద్వారా ప్రైవేట్ టాక్సీ సర్వీస్ కంపెనీలకు సంబంధించిన సమస్యలను అరికట్టడం, సహకార సంస్థకు కాకుండా డ్రైవర్లకు లాభాలను అందించడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తుందని చెప్పారు.

**BYTE - AMIT SHAH**

భారత టాక్సీ సర్వీస్ ప్రపంచంలోనే అత్యంత పారదర్శకమైన క్యాబ్ సేవలుగా మారుతుందని మంత్రి పేర్కొన్నారు.

**NSD**

**-----------------------**

**SHEGAON-HEALTH FAIR**

మహారాష్ట్ర బుల్దాన జిల్లాలో రేపటి నుంచి ఈ నెల 28 వరకు జాతీయ ఆరోగ్య ఉత్సవం జరుగుతుంది. ఈ ఉత్సవాన్ని ఆయుష్ మంత్రిత్వ శాఖ, అఖిల భారత ఆయుర్వేద సమ్మేళనం సంయుక్తంగా నిర్వహించనున్నాయి. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపు ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ షెగావ్ లో ఒక సమీక్షా సమావేశం నిర్వహించి, పూర్తి సన్నద్ధతతో ఉండాలని అధికారులను ఆదేశించారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో, ఆయుష్ వైద్యాధికారులు, ఔషధ నిపుణులు ప్రజలకు ఆరోగ్య పరీక్షలు, మందులను ఉచితంగా అందజేస్తారు.

**NSD**

-----------------------

**Sarbananda Sonowal**

కేంద్ర నౌకాయాన, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ నిన్న 1,500 కోట్ల రూపాయల విలువైన వివిధ ఓడరేవు ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. నౌకాయాన రంగానికి సంబంధించిన 'VOC మారిటైమ్ హెరిటేజ్ మ్యూజియం'ను ప్రారంభించారు. 8 మెగావాట్ల గాలి మిల్లులు, 5 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌కు మంత్రి శంకుస్థాపన చేశారు.

**NSD**

-----------------------

**JHARKHAND-CRASH**

జార్ఖండ్ లో నిన్న సాయంత్రం రాంచీ నుండి ఢిల్లీకి వెళుతున్న విమానం చత్ర జిల్లాలోని సిమారియా సమీపంలో కూలిపోవడంతో ఏడుగురు మరణించారు. రెడ్‌బర్డ్ ఎయిర్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన ఈ విమానం రాంచీ విమానాశ్రయం నుండి రాత్రి 7 గంటల 11 నిమిషాలకు బయలుదేరిన కొద్దిసేపటికే ఈ ప్రమాదం జరిగింది.

**NSD**

-----------------------

**ICC T20 WC CRICKET**

ఐసీసీ టీ20 క్రికెట్ ప్రపంచ కప్‌లో భాగంగా నిన్న రాత్రి ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన సూపర్ 8 గ్రూప్ 1 మ్యాచ్‌లో వెస్టిండీస్ జింబాబ్వేపై 107 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 254 పరుగులు చేసింది.  లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో జింబాబ్వే 17.4 ఓవర్లలో 147 పరుగులు మాత్రమే చేసింది. ఈరోజు సూపర్ 8 గ్రూప్ 2 మ్యాచ్‌లో ఇంగ్లాండ్, పాకిస్తాన్‌తో తలపడనుంది. శ్రీలంకలోని పల్లెకెలె అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో సాయంత్రం 7 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం అవుతుంది.

**NSD**

-----------------------

**IMD- WEATHER**

ఒడిశా, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు తేలికపాటి నుండి ఒక మాదిరి వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. రానున్న రెండు రోజుల్లో దేశంలోని మధ్య, వాయువ్య ప్రాంతాలలో గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుండి 3 డిగ్రీల సెల్సియస్ వరకు క్రమంగా పెరుగుతాయని ఆ శాఖ పేర్కొంది.

**NSD**

-----------------------

**JAYANT CHAUDHARY-CAMPAIGN**

స్కిల్ ఇండియా డిజిటల్ హబ్ ద్వారా దేశంలో డిజిటల్ నైపుణ్య ఉద్యమాన్ని వేగవంతం చేసేందుకు నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి దేశవ్యాప్తంగా "బడ్ నా హైతో యహ్ జుడ్ నా హై" అనే ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జయంత్ చౌదరి మాట్లాడుతూ... ఇండియా స్టాక్, స్కిల్ ఇండియా డిజిటల్ హబ్ వంటి పరివర్తనాత్మక కార్యక్రమాల ద్వారా దేశ డిజిటల్ బలం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని అన్నారు.

**NSD**

-----------------------

**SJ MP-II 24.02.2026**

**ICC T20 WC CRICKET**

In the ICC Men's T20 Cricket World Cup, West Indies defeated Zimbabwe by 107 runs in their Super 8 Group 1 clash at the Wankhede Stadium in Mumbai last-night. Against a target of 255 runs set by West

Indies, Zimbabwe scored only 147 runs in 17.4 overs. Put into bat first, West Indies scored 254 runs for loss of 6 wickets in stipulated 20 overs. Earlier, Zimbabwe won the toss and opted to bowl. Shimron Hetmyer was declared player of the Match. Today, England to take on Pakistan in a Super 8 Group 2 match of the ICC Men's T20 World Cup. This 45th match of the tournament is scheduled to take place at the Pallekele International Cricket Stadium in Sri Lanka, starting at 7:00 pm local time

**VISHAL/CB/RUPESH/NET/ 0416HRS**

**SJ MP-I 24.02.2026**

**PREZ-VISIT**

President Droupadi Murmu will be on a four day visit to Maharashtra, Jharkhand and Rajasthan from today. The President will inaugurate the nationwide campaign 'Saving Lives and Building a Healthier Bharat', being organised by PD Hinduja Hospital at Lok Bhavan, Mumbai today.

Tomorrow. the President will grace the 'National Arogya Fair 2026', being organised by the Union Ministry of AYUSH at Shegaon, Buldhana. She will also grace the state-level launch of 'Golden Era of Maharashtra through Unity and Trust', organised by Brahma Kumaris in Nagpur on Wednesday.

The President will participate in the Bhoomi pujan ceremony of Sri Jagannath Temple, Jamshedpur on Thursday which is being organised by Shri Jaganaath Spiritual and Cultural Charitable Centre Trust, Jamshedpur, Jharkhand. She will also visit the Manipal TATA Medical College, Jamshedpur and interact with the students. On Friday, the President will witness Ex Vayushakti at Pokharan in Rajasthan.

**<><>ANUPAM/0424/HRS**

**SJA NP-I 23.02.2026**

**VAISHNAW-IBM**

Electronics and Information Technology Minister Ashwini Vaishnaw has said that IBM is planning investments in quantum computing and cloud infrastructure across India. In a social media post, Mr Vaishnaw said that IBM is further strengthening its design teams in the country, especially in advanced semiconductor nodes. He added that these efforts will generate more opportunities for the nation's young talent pool.

**SHIVANG/ANUPAM/2244 HRS**

**SJA NP-I 23.02.2026**

**PMAY-URBAN 2.0**

Government today sanctioned over 2.88 lakh houses under the Pradhan Mantri Awas Yojana - Urban 2.0 at the meeting of 6th Central Sanctioning and Monitoring Committee held in New Delhi. Housing and Urban Affairs Ministry informed that the newly sanctioned houses have been approved in 16 States and Union Territories including Andhra Pradesh, Arunachal Pradesh, Chhattisgarh, Gujarat and Jammu and Kashmir. It added that the total number of sanctioned houses under the Scheme is now over 13 lakh 61 thousand. The Ministry said these sanctions reflect the Government's continued commitment to ensure access to dignified and affordable housing for urban families belonging to the Economically Weaker Section, Low Income Group and Middle-Income Group.

**<><>ANUPAM/ADITYA/2200 HRS**

**BS EP-I 23-02-2026**

**IMD- WEATHER**

India Meteorological Department, IMD has forecast Light to moderate rainfall and thunderstorms tomorrow in parts of Odisha, Gangetic West Bengal and Jharkhand. According to the Met Department, there will be a gradual rise in maximum temperature 2 to 3 degrees Celsius over the Central and Northwest parts of the country during the next three days.

**<><>ADITYA/PRIYA/2055HRS**

**BS EP-I 23-02-2026**

**REV. PM-SURYAGHAR SCHEME**

Prime Minister Narendra Modi today said that the PM SuryaGhar scheme is a commendable milestone in the country's clean energy journey. Responding to a social media post by Union Minister Pralhad Joshi, **Mr Modi complimented** all those who have benefitted from this scheme and embraced rooftop solar power thereby boosting savings, sustainability and

self-reliance. Mr Joshi noted that thirty lakh households across the nation are now empowered with rooftop solar under the scheme. The Prime Minister added that the scheme is a part of the government's efforts to build an energy-secure, green and future-ready India.

<><><>

**PRIYA/2007HRS**

**SJ** **MP-I**
**24.02.2026**

**JHARKHAND-CRASH**

In Jharkhand, all seven persons on board an air ambulance were killed after the aircraft crashed near Simaria in Jharkhand's Chatra district last evening, while en route to Delhi from Ranchi. The crash took place shortly after the aircraft operated by Redbird Airways Pvt Ltd took off from Ranchi airport at 7.11 pm. According to top official, all seven on board the air ambulance were killed in the crash. The plane was on the way to Delhi from Ranchi and the bodies of all the seven persons on board have been retrieved. They have been identified as Captain Vivek Vikas Bhagat, Captain Savrajdeep Singh, Sanjay Kumar, Dr Vikas Kumar Gupta, Sachin Kumar Mishra, Archana Devi, and Dhuru Kumar.

**<><><>/PTI/ 0536/HRS**

**NADDA-HEALTHCARE**

Health and Family Welfare Minister Jagat Prakash Nadda today said that the Government is making efforts to position India as a preferred global destination for medical value travel. Mr Nadda said this in a video message during the 8th Edition of Advantage Healthcare India in New Delhi. Mr Nadda said the government views medical travel as a channel of cooperation that builds confidence and strengthens people-to-people ties between nations. The Minister added that highly skilled medical professionals and modern healthcare infrastructure are offering advanced treatment across a wide range of specialities, including cardiology, oncology, organ transplantation, orthopaedics, and neurosciences. Mr Nadda said that medical value travel represents an important dimension of the country's healthcare engagement with the world and reflects the

nation’s clinical excellence, internationally benchmarked standards, transparent governance frameworks, and unwavering commitment to patient-centric care.

**SHAH- BHARAT TAXI**

Union Coopertion Minister Amit Shah interacted with drivers (Saarthis) of Bharat Taxi in New Delhi. In a video released today, Mr Shah said that Bharat Taxi Cooperative is to empower the drivers by providing them the ownership of their work. He mentioned, the initiative focuses to curb the problems related to private taxi service companies and provide the profit to drivers and not the cooperative.

**BYTE- AMIT SHAH**

The Minister further said that the initiative is becoming a platform for the welfare of drivers and safety of passengers. Mr Shah said that there will be nothing hidden in the Bharat Taxi and every information will be given by notification to the Sarathis. He noted that the cooperative taxi service Bharat taxi will become the most transparent cab services in the world.

**BYTE-AMIT SHAH**

Highlighting the unique Sarathi Didi initiative of Bharat Taxi, the Minister said that through this feature women passengers can choose women drivers for their rides. Mr Shah also noted that the Sarathis of Bharat Taxi will get insurance benefits and easy loan facilities.